TJ99 అనుక్షణం జనం కోసం NEWS

WWW.TELUGUJYOTHIDAILY.COM
www.epaperteluguijyothidaily.com

PRGI NO TGTEL/25/A2223

# తెలుగు జ్యోతి

జాతీయ దిన పత్రిక
అనుక్షణం జనం కోసం



విలేఖర్లు కావలెను



తెలుగు రాష్ట్రాల్లో అన్ని జిల్లాలు నియోజకవర్గాలు మండలాల వారీగా "తెలుగుజ్యోతి" జాతీయ దినపత్రిక కు రిపోర్టర్లు కావలెను
ఎటువంటి యాడ్ టార్గెట్లు లేవు,
క్యాలెండర్ టార్గెట్లు లేవు,

9700959506
www.telugujyothinews. com



PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA

సంపుటి:01 సంచిక:326 ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ పేజీలు:04 తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ గురువారం 16-04-2026 వెల రూ.4.00


# కేసీఆర్ సంపూర్ణ మద్దతు

**మహిళా రిజర్వేషన్ బిల్లు, డీలిమిటేషన్ బిల్లులపై కేసీఆర్ నిర్ణయం**

**మహిళా రిజర్వేషన్ బిల్లుకు కేసీఆర్ సంపూర్ణ మద్దతు**

**డీలిమిటేషన్ బిల్లును పరిశీలించాకే నిర్ణయం ఉంటుందని వెల్లడి**

**దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాల విషయంలో రాజీపడబోమని వెల్లడి**



తెలుగుజ్యోతి,హైదరాబాద్

భారత ప్రభుత్వం నేడు పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న మహిళా రిజర్వేషన్, నియోజకవర్గాల పునర్విభజన బిల్లులపై మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్పందించారు. ఎర్రవెల్లిలోని తన నివాసంలో పార్టీ సీనియర్ నాయకులు

## సత్యసాయి జిల్లాలో
# భారీ పేలుడు..

**ఐదుగురి మృతి... 12 మంది పరిస్థితి విషమం**

**సత్యసాయి జిల్లా కదిరిలో భారీ పేలుడు**

**డిటోనేటర్లు, గ్యాస్ సిలిండర్లు పేలడంతో ఘటన**

**ప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడే మృతి**

**20 మందికి తీవ్ర గాయాలు**

**క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని మంత్రి సత్యకుమార్ ఆదేశం**



## ముందుండి
# ఉద్యమాన్ని నడిపిస్తారు

**అదే జరిగితే కేసీఆర్ ముందుండి ఉద్యమాన్ని నడిపిస్తారు: బీజేపీకి కేటీఆర్ హెచ్చరిక**

**మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతిస్తామన్న కేటీఆర్**

**డీలిమిటేషన్ బిల్లు పేరుతో దక్షిణాదికి అన్యాయం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరిక**

**బీజేపీ తెలంగాణకు ఎప్పుడూ మంచి చేయదని విమర్శ**



తెలుగుజ్యోతి,హైదరాబాద్

నియోజకవర్గాల పునర్విభజన బిల్లులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగితే కేసీఆర్ ముందుండి ఉద్యమాన్ని నడిపిస్తారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. డీలిమిటేషన్ బిల్లు పేరుతో మనకు అన్యాయం జరిగితే కేసీఆర్ నాయకత్వంలో ఉద్యమం

## ఆపకపోతే
# ఉద్యమం ఉద్ధృతం

**బలవంతపు భూసేకరణ ఆపకపోతే ఉద్యమం ఉద్ధృతం: వికారాబాద్‌లో కల్వకుంట్ల కవిత గర్జన**

**పరిగి ప్రాంత రైతుల నుంచి సాగు భూములను లాక్కుంటున్నారంటూ కవిత ధర్నా**

**అన్నదాతల పొట్ట కొట్టడం అన్యాయమని వ్యాఖ్య**

**రైతుల సమ్మతి లేకుండా ఒక్క ఎకరా భూమి కూడా తీసుకోవడానికి వీల్లేదన్న కవిత**



తెలుగుజ్యోతి,హైదరాబాద్

పారిశ్రామికీకరణ పేరుతో పరిగి ప్రాంత రైతుల నుంచి బలవంతంగా సాగు భూములను లాక్కుంటున్నారంటూ తెలంగాణ

## ఇక పంపబోమని
# చైనా చెప్పింది


**ఇరాన్‌కు ఇక ఆయుధాలు పంపబోమని చైనా చెప్పింది: ట్రంప్**

**తమ మాట విని చైనా వెనక్కి తగ్గిందన్న ట్రంప్**

**హర్మూజ్ ను ఇక మూసి ఉంచడం జరగదని ఉద్ఘాటన**

**హర్మూజ్ ను తెరిచే ప్రయత్నాలపై చైనా సంతోషంగా ఉందని వెల్లడి**

**చర్చలు యుద్ధం కన్నా మంచివని వ్యాఖ్యలు**



తెలుగుజ్యోతి,డెస్క్

ఇకపై ఇరాన్‌కు ఎలాంటి ఆయుధాలు పంపబోమని చైనా అంగీకరించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం కీలక ప్రకటన చేశారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో, వ్యూహాత్మకంగా కీలకమైన హర్మూజ్ జలసంధిని శాశ్వతంగా తెరిచి ఉంచేందుకు తాను చేస్తున్న ప్రయత్నాలకు చైనా మద్దతు

## నీటి భద్రత కోసం
# జలధార' యాక్షన్ ప్లాన్

**సీఎం చంద్రబాబు ఆదేశాలు**

**ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబు సమీక్ష**

**పోలవరం ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని సూచన**

**జూన్ చివరి నాటికి వెలిగొండ మొదటి దశ పనులు పూర్తి చేయాలని లక్ష్యం**

**నేరడి బ్యారేజ్, చింతలపూడి కెనాల్‌కు త్వరలో టెండర్లు**

**రాష్ట్రంలో పెరిగిన భూగర్భ జలాలు.. లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల పునరుద్ధరణకు చర్యలు**



తెలుగుజ్యోతి,అమరావతి

రాష్ట్రంలో నీటి భద్రతకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని, పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యాక గోదావరి జలాలను ఎలా వినియోగించుకోవాలో స్పష్టమైన 'జలధార యాక్షన్ ప్లాన్' సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. కుడి, ఎడమ కాలువలకు అనుసంధానంగా ఉన్న రిజర్వాయర్లు, చెరువులను నింపేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. బుధవారం తన క్యాంపు కార్యాలయంలో జలవనరుల శాఖపై ఆయన సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. పోలవరం, వెలిగొండ,



## కాంగ్రెస్ పార్టీ పట్టు కోల్పోయింది


**రేవంత్ రెడ్డిపై కాంగ్రెస్ పార్టీ పట్టు కోల్పోయింది: జీవన్ రెడ్డి**

**ఎమ్మెల్యేలకు రేవంత్ రెడ్డి కనీసం అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని విమర్శ**

**కాంగ్రెస్ పార్టీని రేవంత్ రెడ్డి ఖతం చేస్తున్నాడని ఆగ్రహం**

**రేవంత్ రెడ్డి లాంటి వ్యక్తి కేసీఆర్ కాదన్న జీవన్ రెడ్డి**

**కేసీఆర్‌కు ప్రజలు అంటే గౌరవం ఉందని వ్యాఖ్య**




## 43 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్ సహా పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ హెచ్చరిక**

**తెలంగాణలో పలు ప్రాంతాల్లో 43 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు**

**రానున్న మూడు రోజుల్లో ఒకటి నుంచి రెండు డిగ్రీలు పెరిగే అవకాశం**

**వడగాలులు వీచే జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ**



## నా కారునే తనిఖీ చేస్తారా?

**కేంద్ర బలగాలపై మమత ఫైర్**

**తన కారును కేంద్ర బలగాలు తనిఖీ చేసేందుకు ప్రయత్నించాయని మమత ఆరోపణ**

**టీఎంసీ నేతల వాహనాలనే ఎందుకు తనిఖీ చేస్తున్నారని ఎన్నికల సంఘంపై ఆగ్రహం**

**ప్రధాని, హోంమంత్రి కార్లను కూడా తనిఖీ చేస్తారా అని సూటి ప్రశ్న**

**కేంద్ర మంత్రులు డబ్బులు పంచుతున్నారని, ఈసీ చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**కేంద్ర బలగాల వాహనాల్లో డబ్బు వస్తోందని సంచలన వ్యాఖ్యలు**

## సీఎం రేవంత్ రెడ్డికి ప్రజాస్వామ్యం అంటే డబ్బే: బీజేపీ ఎంపీ

## ప్రతి పనికి టైమ్‌లైన్ నిర్ణయించి పని చేయాల్సిందే: మంత్రి తుమ్మల

# సీబీఎస్ఈ 10వ తరగతి ఫలితాలు విడుదల

**గతేడాది కంటే పెరిగిన ఉత్తీర్ణత**

**సీబీఎస్ఈ 10వ తరగతి ఫలితాలు విడుదల**

**93.70 శాతంగా నమోదైన ఉత్తీర్ణత**

**గతేడాది కంటే స్వల్పంగా పెరిగిన పాస్ పర్సంటేజ్**

**95 శాతానికి పైగా మార్కులు సాధించిన 55 వేల మంది విద్యార్థులు**

**సుమారు 1.47 లక్షల మందికి కంపార్ట్‌మెంట్ అవకాశం**





## సీఎం రేవంత్ రెడ్డికి ప్రజాస్వామ్యం అంటే డబ్బే


ALL ARE CONTINUE 2 PAGE

# ముందుండి ఉద్యమాన్ని నడిపిస్తారు

మొదటి పేజీ రువాయి

మొదలవుతుందని హెచ్చరించారు. పార్లమెంటులో ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల వాటా 24 శాతంగా ఉందని, డీలిమిటేషన్ తర్వాత ఇది అలాగే ఉండాలని అన్నారు.బీజేపీ పార్టీ తెలంగాణకు ఎప్పుడూ మంచి చేయదని విమర్శించారు. అసెంబ్లీ నియోజకవర్గాలు, పార్లమెంటు సీట్లను 50 శాతం పెంచుతామని కిషన్ రెడ్డి చెబుతున్నారని, కానీ డీలిమిటేషన్ బిల్లులో ఆ అంశమే లేదని అన్నారు. కిషన్ రెడ్డి చెప్పిన ప్రకారం అసెంబ్లీ స్థానాలు 119 నుంచి 179కి, 17 లోక్ సభ స్థానాలకు 26 పెరుగుతాయని చెప్పారని తెలిపారు. కానీ బిల్లులో ఈ పెరుగుదల లేదని అన్నారు.బీజేపీ ఎప్పుడూ తెలంగాణకు మిత్రుడు కాదని విమర్శించారు. 2014 ఏపీ పునర్విభజన బిల్లులోనే సీట్ల పెంపు హామీ ఉందని గుర్తు చేశారు. కానీ ఇప్పటి వరకు ఆ హామీని నెరవేర్చలేదని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు బీఆర్ఎస్ అనుకూలమేనని, కానీ డీలిమిటేషన్ బిల్లులో మాత్రం తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు.

### ఆపకపోతే
# ఉద్యమం ఉద్ధృతం

మొదటి పేజీ రువాయి

జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రత్యక్ష పోరాటానికి దిగారు. వికారాబాద్ ఆర్డీవో కార్యాలయం వద్ద వందలాది మంది రైతులతో కలిసి ఆమె భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, భూసేకరణ నోటిఫికేషన్‌ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.తాతల కాలం నాటి సారవంతమైన భూములను నమ్ముకుని బతుకుతున్న అన్నదాతల పొట్ట కొట్టడం అన్యాయమని కవిత ఈ సందర్భంగా మండిపడ్డారు. రైతుల సమ్మతి లేకుండా ఏ ఒక్క ఎకరా భూమిని తీసుకోవడానికి వీల్లేదని, ప్రభుత్వం తన మొండివైఖరిని వీడకపోతే ఈ పోరాటాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. పారిశ్రామికీకరణ ముసుగులో భూసేకరణకు పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. కవిత పిలుపుతో ఈ ఆందోళనలో స్థానిక నాయకులు, తెలంగాణ జాగృతి కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో వికారాబాద్ పరిసరాల్లో ఉద్రిక్తత నెలకొంది. పరిస్థితిని గమనించిన పోలీసులు అక్కడ భారీగా మోహరించారు. కవిత రాకతో ఈ భూపోరాటం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది.

# కాంగ్రెస్ పార్టీ పట్టు కోల్పోయింది

మొదటి పేజీ రువాయి

రేవంత్ రెడ్డిపై కాంగ్రెస్ పార్టీ పట్టు కోల్పోయిందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి విమర్శించారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా మారిందని ఎద్దేవా చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఎమ్మెల్యేలకు రేవంత్ రెడ్డి కనీసం అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వడంలేదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీని రేవంత్ రెడ్డి ఖతం చేస్తున్నాడని అన్నారు.కేసీఆర్ తన వయసును గౌరవించి 'అన్న' అని పిలుస్తారని తెలిపారు. కేసీఆర్‌కు ప్రజలంటే గౌరవం ఉందని, ఆయన రేవంత్ రెడ్డి లాంటి వ్యక్తి కాదని వ్యాఖ్యానించారు. తాను బీఆర్ఎస్ పార్టీలో చేరడంపై స్పందిస్తూ, ఆఖరి వరకు ప్రజల కోసమే పోరాడతానని స్పష్టం చేశారు. సాధారణంగా పార్టీ సూచనలను బట్టి ప్రభుత్వం నడుస్తుందని, కానీ రేవంత్ రెడ్డి పాలనలో ప్రభుత్వం సూచన మేరకు పార్టీ నడుస్తుందని విమర్శించారు.

# సీఎం రేవంత్ రెడ్డికి ప్రజాస్వామ్యం అంటే డబ్బే

మొదటి పేజీ రువాయి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15: తెలంగాణ రాష్ట్ర హక్కుల కోసం తన గొంతు వినిపిస్తున్నానని బీజేపీ రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్ తెలిపారు. తెలంగాణ కోసం సీఎం రేవంత్ రెడ్డి ఏమైనా చేశారా? అని ఆయన ప్రశ్నించారు. తుపాకీ పట్టుకొని ఆయన ఎవరి పక్కన నిలుచున్నారో అందరికీ తెలుసునన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ కేరళ నుంచి ఎందుకు పోటీ చేశారంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన నిలదీశారు. ఉత్తరప్రదేశ్ నుంచి రాజ్యసభకు ఎన్నిక కావ్వడం తెలుగు వాడిగా తనకు గౌరవంగా ఉందన్నారు.తనపై సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో బుధవారం న్యూఢిల్లీలో ఎంపీ కె. లక్ష్మణ్ స్పందించారు. నీతులు చెబుతున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. గ్రేటర్ హైదరాబాద్‌ను మూడు ముక్కలు చేశారని మండిపడ్డారు. జీహెచ్ఎంసీ పరిధిలో150 సీట్లను 300 సీట్లు చేశారని పేర్కొన్నారు. ఏ శాస్త్రీయ పద్ధతిలో గ్రేటర్ హైదరాబాద్‌ను విభజించారంటూ సీఎంను ఆయన సూటిగా ప్రశ్నించారు.డీలిమిటేషన్ బిల్లు వల్ల దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగకుండా ప్రస్తుతం ఉన్న సీట్ల నిష్పత్తికి అనుగుణంగా అవి పెరుగుతాయని ఎంపీ లక్ష్మణ్ తెలిపారు. ప్రధాని మోదీకి పెరుగుతున్న ఆదరణ చూసి జీర్ణించుకోలేక పోతున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు.

### ఇక పంపబోమని
# చైనా చెప్పింది

మొదటి పేజీ రువాయి

తెలిపిందని ఆయన పేర్కొన్నారు.ఈ విషయంపై తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్'లో ట్రంప్ ఒక పోస్ట్ చేశారు. "ఇకపై హర్మూజ్ ను మూసి ఉంచడం జరగదు. హర్మూజ్ జలసంధిని నేను శాశ్వతంగా తెరుస్తుండటం చైనాకు చాలా సంతోషాన్నిచ్చింది. అమెరికాతో పాటు ప్రపంచం కోసం నేను ఈ పని చేస్తున్నాను. వారు ఇరాన్‌కు ఆయుధాలు పంపబోమని అంగీకరించారు" అని ఆయన రాసుకొచ్చారు.ప్రపంచ ఇంధన సరఫరాలో హోర్ముజ్ జలసంధి చాలా కీలకమైనది. ఇటీవలి కాలంలో ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరిగాయి. మరోవైపు, చైనా ఇరాన్‌కు ఆయుధాలు సరఫరా చేస్తోందంటూ గతంలో వార్తలు వచ్చిన నేపథ్యంలో ట్రంప్ తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో తనకున్న సంబంధాల గురించి కూడా ట్రంప్ ప్రస్తావించారు. "నేను చైనా వెళితే అధ్యక్షుడు షీ జిన్ పింగ్ నన్ను గట్టిగా ఆలింగనం చేసుకుంటారు. మేమిద్దరం కలిసి తెలివిగా పనిచేస్తున్నాం. ఇది యుద్ధం కన్నా మంచిది కదా?" అని వ్యాఖ్యానించారు. అయితే, అవసరమైతే యుద్ధానికి కూడా అమెరికా సిద్ధమేనని హెచ్చరించారు.కాగా, అమెరికాతో ఇరాన్ చర్చలకు పాకిస్థాన్ మధ్యవర్తిత్వం నెరుపుతున్నప్పటికీ, ఇరాన్ ను చర్చల వరకు తీసుకురావడం వెనుక చైనా హస్తం ఉందని ఇప్పటికే పలు కథనాలు వచ్చాయి. తెరవెనుక చైనా మంత్రాంగం నడుపుతోందని భావిస్తున్నారు. ఈ క్రమంలో, ట్రంప్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి

# సీబీఎస్ఈ 10వ తరగతి ఫలితాలు విడుదల

మొదటి పేజీ రువాయి

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) 10వ తరగతి పరీక్షా ఫలితాలను బుధవారం విడుదల చేసింది. ఈ ఏడాది మొత్తం 93.70 శాతం ఉత్తీర్ణత నమోదైంది. గత ఏడాది (93.66 శాతం) ఉత్తీర్ణత శాతంతో పోలిస్తే ఇది స్వల్పంగా ఎక్కువ కావడం గమనార్హం.బుధవారం సాయంత్రం 4 గంటలకు విడుదల చేసిన ఈ ఫలితాలు బోర్డు అధికారిక వెబ్‌సైట్లతో పాటు డిజీలాకర్, ఉమంగ్ యాప్‌లలో అందుబాటులో ఉన్నాయని అధికారులు తెలిపారు. ఈ ఏడాది పరీక్షల కోసం మొత్తం 24,83,479 మంది విద్యార్థులు నమోదు చేసుకోగా, వారిలో 24,71,777 మంది హాజరయ్యారు. వీరిలో 23,16,008 మంది ఉత్తీర్ణత సాధించినట్లు బోర్డు వెల్లడించింది.అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిలో 55,368 మంది విద్యార్థులు (2.24 శాతం) 95 శాతానికి పైగా మార్కులు సాధించారు. అలాగే, 2,21,574 మంది విద్యార్థులు (8.96 శాతం) 90 శాతానికి పైగా మార్కులు పొందారు. ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులలో 91 మంది 95 శాతం పైగా, 452 మంది 90 శాతం పైగా మార్కులు సాధించి సత్తా చాటారు.మరోవైపు, 1,47,172 మంది విద్యార్థులు (5.95 శాతం) కంపార్ట్‌మెంట్ కేటగిరీలో ఉన్నారు. వీరికి సప్లిమెంటరీ పరీక్షల ద్వారా ఫలితాలను మెరుగుపరుచుకునే అవకాశం కల్పించారు. జపాన్ నుంచి ఘనా వరకు 27 దేశాల్లో విస్తరించి ఉన్న సీబీఎస్ఈ, సకాలంలో ఫలితాలు విడుదల చేయడం ద్వారా తమ పారదర్శక, సమర్థవంతమైన పరీక్షా విధానాన్ని మరోసారి చాటుకున్నామని బోర్డు పేర్కొంది.

# సీఎం రేవంత్ రెడ్డికి ప్రజాస్వామ్యం అంటే డబ్బే: బీజేపీ ఎంపీ

మొదటి పేజీ రువాయి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15: తెలంగాణ రాష్ట్ర హక్కుల కోసం తన గొంతు వినిపిస్తున్నానని బీజేపీ రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్ తెలిపారు. తెలంగాణ కోసం సీఎం రేవంత్ రెడ్డి ఏమైనా చేశారా? అని ఆయన ప్రశ్నించారు. తుపాకీ పట్టుకొని ఆయన ఎవరి పక్కన నిలుచున్నారో అందరికీ తెలుసునన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ కేరళ నుంచి ఎందుకు పోటీ చేశారంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన నిలదీశారు. ఉత్తరప్రదేశ్ నుంచి రాజ్యసభకు ఎన్నిక కావ్వడం తెలుగు వాడిగా తనకు గౌరవంగా ఉందన్నారు.తనపై సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో బుధవారం న్యూఢిల్లీలో ఎంపీ కె. లక్ష్మణ్ స్పందించారు. నీతులు చెబుతున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. గ్రేటర్ హైదరాబాద్‌ను మూడు ముక్కలు చేశారని మండిపడ్డారు. జీహెచ్ఎంసీ పరిధిలో150 సీట్లను 300 సీట్లు చేశారని పేర్కొన్నారు. ఏ శాస్త్రీయ పద్ధతిలో గ్రేటర్ హైదరాబాద్‌ను విభజించారంటూ సీఎంను ఆయన సూటిగా ప్రశ్నించారు.డీలిమిటేషన్ బిల్లు వల్ల దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగకుండా ప్రస్తుతం ఉన్న సీట్ల నిష్పత్తికి అనుగుణంగా అవి పెరుగుతాయని ఎంపీ లక్ష్మణ్ తెలిపారు. ప్రధాని మోదీకి పెరుగుతున్న ఆదరణ చూసి జీర్ణించుకోలేక పోతున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. అందుకే డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల బిల్లుల పట్ల రాజ్యాంగ విరుద్ధంగా ప్రకటనలు చేస్తున్నారంటూ ప్రతిపక్ష పార్టీల నేతలపై ఆయన విరుచుకు పడ్డారు.జీఎస్డీపీ ప్రకారం డీలిమిటేషన్ చేయాలన్నది కాంగ్రెస్ విధానమా? అనేది స్పష్టం చేయాలని ఆ పార్టీ నేతలను ఎంపీ లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఓటు విలువ ధనిక, పేద అనే వ్యత్యాసం లేకుండా అందరికీ సమానంగా ఉంటుందని అభిప్రాయ పడ్డారు. జీడీపీలో మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలు ముందు వరుసలో ఉన్నాయని గుర్తు చేశారు.మహిళల అవకాశాలను దెబ్బ తీయడానికి కుట్ర పన్నుతున్నారంటూ విపక్షాలపై ఎంపీ లక్ష్మణ్ మండిపడ్డారు. మహిళల వాటా తగ్గించడానికి ప్రయత్నిస్తున్నారా?, ఎస్సీ, ఎస్టీ వాటా అడ్డుకోవడానికి కుట్రలు పన్నుతున్నారా? అంటూ విపక్షాలకు ఆయన ప్రశ్నలు సంధించారు. సీఎం రేవంత్ రెడ్డికి ప్రజాస్వామ్యం అంటే డబ్బే అని వ్యంగ్యంగా అన్నారు. ఢిల్లీకి ఆయన డబ్బుల మూటలు మోశారని ఆరోపించారు. నగదు కేంద్రంగా రాజకీయం చేస్తున్నారని బీజేపీ రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

### సత్యసాయి జిల్లాలో
# భారీ పేలుడు..

మొదటి పేజీ రువాయి

శ్రీ సత్యసాయి జిల్లాలో తీవ్ర విషాద ఘటన చోటుచేసుకుంది. కదిరి మండలంలో ఓ ఇంట్లో నిల్వ ఉంచిన డిటోనేటర్లు, గ్యాస్ సిలిండర్లు పేలడంతో ఐదుగురు మృతి చెందారు. ఈ ఘోర ప్రమాదంలో మరో 20 మంది గాయపడ్డారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర భయాందోళనలు సృష్టించింది.వివరాల్లోకి వెళితే, కదిరి మండలం కుమ్మరవాండ్లపల్లి గ్రామంలోని ఓ కూలీ ఇంట్లో మంగళవారం ఈ దుర్ఘటన జరిగింది. ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన నాలుగు డిటోనేటర్లు మొదట పేలాయి. ఈ పేలుడు ధాటికి మంటలు చెలరేగి, అక్కడే ఉన్న గ్యాస్ సిలిండర్లకు అంటుకున్నాయి. దీంతో భారీ శబ్దంతో పేలుడు సంభవించి, ఇల్లు పూర్తిగా ధ్వంసమైంది. ఈ ప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందారు.ప్రమాద సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను హుటాహుటిన కదిరి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో 12 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్టు వైద్యులు తెలిపారు. ఈ దుర్ఘటనపై మంత్రి సత్యకుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, అక్రమంగా డిటోనేటర్లు ఎందుకు నిల్వ ఉంచారనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

# నా కారునే తనిఖీ చేస్తారా?

మొదటి పేజీ రువాయి

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, కేంద్ర బలగాలపై తీవ్ర ఆరోపణలు చేశారు. బుధవారం కోల్‌కతా విమానాశ్రయానికి వెళుతుండగా, తన కారును తనిఖీ చేసేందుకు కేంద్ర బలగాలు ప్రయత్నించాయని ఆమె ఆరోపించారు. ఈ ఘటన రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది.ఉత్తర దినాజ్‌పూర్ జిల్లాలోని ఇస్లాంపూర్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో మమత ఈ విషయంపై మాట్లాడారు. "ఈరోజు డం డం విమానాశ్రయంలో నా కారును తనిఖీ చేయడానికి కేంద్ర బలగాలు వచ్చాయి. నేను తనిఖీ చేసుకోమని చెప్పాను. కానీ వారు భయంతో పారిపోయారు. నా కారును తనిఖీ చేస్తే నాకు సంతోషమే. నేను దొంగను కాదు, దోపిడీదారును కాదు. ప్రభుత్వం నుంచి ఒక్క పైసా కూడా జీతంగా తీసుకోను" అని ఆమె అన్నారు.అంతేకాకుండా, "టీఎంసీ నేతల కార్లనే ఎందుకు తనిఖీ చేస్తున్నారు? ప్రధాని, హోంమంత్రి, బీజేపీ నేతల వాహనాలను ఎందుకు తనిఖీ చేయరు? ఈ ఎన్నికలు ఎందుకు ఇలా జరుగుతున్నాయి?" అని ఆమె ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించారు.తృణమూల్ కాంగ్రెస్ నేతలు, వారి కుటుంబ సభ్యుల వాహనాలను తనిఖీ చేయాలని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసిందని టీఎంసీ ఆరోపిస్తున్న నేపథ్యంలో ఈ ఘటన జరగడం గమనార్హం. పార్టీ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ, ఆయన భార్య వాహనాలను కూడా తనిఖీ చేయాలని ఆదేశాల్లో ఉన్నట్లు టీఎంసీ మంగళవారం ఆరోపించింది.ఈ సందర్భంగా మమత మరిన్ని సంచలన ఆరోపణలు చేశారు. "కేంద్ర మంత్రులు డబ్బులు తీసుకొస్తున్నారు. కేంద్ర బలగాల వాహనాల్లో ఏం వస్తుందో నాకు తెలుసు" అని ఆమె వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో కేంద్ర ఆర్థిక మంత్రి కార్డులు పంచుతూ ఆర్థిక హామీలు ఇస్తున్నారని, ఇది ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించడమేనని ఆమె విమర్శించారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని కోరారు.

### ప్రతి పనికి టైమ్‌లైన్
# నిర్ణయించి పని చేయాల్సిందే: మంత్రి తుమ్మల

మొదటి పేజీ రువాయి

హైదరాబాద్: తెలంగాణలో వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ల అభివృద్ధి, పారదర్శకతపై కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోంది. ఈ మేరకు మార్కెటింగ్, మార్క్‌ఫెడ్ అధికారులతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. మార్కెట్ యార్డ్‌ల అభివృద్ధి పనుల పురోగతి, రైతులకు అందుతున్న సౌకర్యాలపై ఆయన అధికారులతో చర్చించారు. గత రెండు సంవత్సరాల్లో మొత్తం రూ.568.50 కోట్ల వ్యయంతో 630 అభివృద్ధి పనులు మంజూరు చేసినట్లు మంత్రికి అధికారులు వెల్లడించారు. ఇందులో రూ.128 కోట్లతో 113 పనులు పూర్తయ్యాయని నివేదిక సమర్పించారు. మిగిలిన పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.ప్రతి పనికి టైమ్‌లైన్ నిర్ణయించి వేగంగా ముందుకు తీసుకెళ్లాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. మార్కెట్ యార్డుల్లో 'జీరో బిజినెస్' అంశంపై మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యాపారం చేయకుండా లైసెన్సులు కొనసాగిస్తున్న ట్రేడర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, వారి లైసెన్సులను రద్దు చేయాలని ఆదేశించారు. అలాంటి వారికి సహకరించే అధికారులపై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. అభివృద్ధి పనుల పర్యవేక్షణ కోసం ప్రత్యేక డ్యాష్‌బోర్డ్ ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, పంట ఉత్పత్తుల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు తుమ్మల. గడ్డిఅన్నారం మార్కెట్‌లో 'స్మార్ట్ మార్కెట్ యార్డ్' అమలు చేయాలని, డిజిటలైజేషన్ ద్వారా జీరో బిజినెస్ సమస్యను తగ్గించాలని నిర్ణయించారు. కోహెడ మార్కెట్ అభివృద్ధి పనులకు త్వరలో టెండర్లు పిలవనున్నట్లు ఆయన తెలిపారు.విద్యుత్ ఖర్చు తగ్గింపుపైనా మంత్రి దృష్టి సారించారు. మార్కెట్ యార్డుల్లో సోలార్ రూఫ్‌టాప్ ప్రాజెక్టులను వేగవంతం చేసి, జులై చివరి నాటికి విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించాలని అన్నారు. వ్యవసాయ కొనుగోళ్ల విషయానికి వస్తే.. ఖరీఫ్ సీజన్‌లో పత్తి కొనుగోళ్లు పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. ప్రస్తుతం మార్కెట్లకు మిర్చి అధికంగా వస్తోందని పేర్కొన్నారు. మరోవైపు ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. టార్పాలిన్లు, తేమ కొలమానాలు, డ్రైయర్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. మొక్కజొన్న కొనుగోళ్లలోనూ రైతులకు పూర్తి రక్షణ కల్పిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. అలాగే రైతుల ఖాతాలకు నేరుగా చెల్లింపులు చేస్తామని స్పష్టం చేశారు. మొత్తం మీద మార్కెట్ యార్డ్‌లను ఆధునీకరించి, రైతులకు అనుకూలంగా మార్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తుమ్మల వెల్లడించారు.

# గోపీనగర్‌లో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**- ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ,పట్నం సునీతా మహేందర్ రెడ్డి**

**- అట్టహాసంగా నిర్వహించిన జనచైతన్య ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం**



**తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి ఏప్రిల్ 15:** గోపీనగర్ జనచైతన్య ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. సంఘం అధ్యక్షులు బజార్ ఘట్ రమేష్ సారథ్యంలో, కమిటీ సభ్యుల సమన్వయంతో జరిగిన ఈ వేడుకలు కన్నుల పండుగలా సాగాయి. కార్యక్రమ ప్రాంగణాన్ని నీలి జెండాలు, బాబాసాహెబ్ చిత్రపటాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.

**ముఖ్య అతిథుల రాకతో పెరిగిన శోభ**

ఈ వేడుకలకు ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, మాజీ జడ్పీ చైర్మన్ పట్నం సునీత మహేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. వారితో పాటు మాజీ కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, జగదీశ్వర్ గౌడ్, మాజీ కౌన్సిలర్ కొల్లూరు భరత్, సీనియర్ నాయకులు రఘునాథ రెడ్డి, కొల్లూరి పద్మారావు, మారబోయిన రాజు యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మారబోయిన రవి యాదవ్, షేక్ ఖాసీం, రాజేశ్వరి అమ్మ మరియు ఇతర స్థానిక ప్రముఖులు పాల్గొని కార్యక్రమానికి మరింత గౌరవాన్ని చేకూర్చారు.

**బాబాసాహెబ్ ఆశయాలే మనకు మార్గదర్శకం బజార్ ఘట్ రమేష్**

ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు బజార్ ఘట్ రమేష్ మాట్లాడుతూ, అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిన ఘనత బాబాసాహెబ్‌దే. హిందూ కోడ్ బిల్ ద్వారా మహిళా సాధికారతకు, ఓటు హక్కు ద్వారా ప్రజాస్వామ్య బలోపేతానికి ఆయన వేసిన పునాదులు మరువలేనివి, అని పేర్కొన్నారు. యువత అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టాలని, విద్యతోనే సామాజిక మార్పు సాధ్యమని పిలుపునిచ్చారు.

**సందడిగా వేడుకలు భారీగా హాజరైన జనం**

కార్యక్రమం అనంతరం విచ్చేసిన అతిథులకు, స్థానిక ప్రజలకు కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకల్లో స్థానిక మహిళలు, యువత, సంక్షేమ సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేశారు. అంబేద్కర్ స్ఫూర్తితో సమాజంలో ఐక్యతను పెంపొందించడమే తమ లక్ష్యమని కమిటీ సభ్యులు ఈ సందర్భంగా ప్రకటించారు.








# దేవర కొండ బాలకృష్ణ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా బైక్ ర్యాలీ,మహాసభ ..







**తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి ఏప్రిల్ 15:** భారత రత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా నానక్రంగూడ లో జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. దేవరకొండ బాలకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీ నానక్రంగూడ , ఖాజాగూడ , ఖాజాగూడ క్రాస్ రోడ్స్, రాయదుర్గం, గచ్చిబౌలి, ట్రిపుల్ ఐటీ జంక్షన్, విప్రో సర్కిల్ మీదుగా నానక్రంగూడ చేరుకుంది. తదనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభకు తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్ దేశాల భూపాల్ విశిష్ట అతిథిగా హాజరయ్యారు. కళాకారులు అంబేద్కర్ స్మృతి గీతాలు ఆహుతులను సభకి హాజరైన ప్రజలను అమితంగా ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ కృష్ణ రెడ్డి చిట్టేది పాల్గొన్నారు. ప్రొఫెసర్ జి ఆదినారాయణ, ప్రొఫెసర్ మద్దిలేటి పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.దేవరకొండ బాలకృష్ణ మాట్లాడుతూ మహనీయుల జయంతి సభలు నిర్వహించడంతో పాటుగా వారి జీవిత ప్రయాణంలోని వివిధ సంఘటనల నుండి యువత ప్రేరణ పొంది వారి జీవితాలని మార్చుకోవాలని సూచించారు. దేశాల భూపాల్ మాట్లాడుతూ నేటి సమాజం తమ పిల్లలతో నాణ్యమైన సమయాన్ని గడిపి వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దాలని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. అంబేద్కర్ కేవలం మాల మాదిగలకు మాత్రమే నాయకుడు కాదని, వారి సేవల వల్ల మహిళలకి స్వేచ్ఛ, కార్మికులకు నియంత్రిత పని గంటలు, దేశానికి బలమైన ఆర్థిక వ్యవస్థ వచ్చాయని తెలిపారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**14 ఏప్రిల్ తెలుగు జ్యోతి దినపత్రిక సంగారెడ్డి ప్రతినిధి.** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సదాశివపేటలో, కొండాపూర్ మండలంలో, మరియు జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో, అంబేద్కర్ స్టడీ సర్కిల్లో, సంగారెడ్డి పాత బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఘన నివాళులర్పించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ప్రకారం దేశంలో సమానత్వం రావాలన్నారు.కెసిఆర్ హయాంలో అంబేద్కర్ కు అపార గౌరవం తెలుపుతూ 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించడం చారిత్రాత్మక ఘట్టమన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశలు నెరవేర్చాలన్నారు. సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యాలయంలో జరుగుతున్న అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అన్నారు. భారత రాజ్యాంగ శిల్పి, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఈ దేశంలో తాడిత, పీడిత, బలహీన వర్గాలపై జరుగుతున్న అన్యాయాలను ముందుగానే గ్రహించి అందరికీ సమ హక్కులు కలగాలని సంకల్పంతో రాజ్యాంగాన్ని అందించిన మహా మేధావి అంబేద్కర్ అన్నారు. ఆయన ఆశలు ప్రతి ఒక్కరికి మార్గదర్శకంగా నిలుస్తాయి అన్నారు. ఆయన రూపొందించిన రాజ్యాంగం ప్రకారం దేశంలో సమానత్వం న్యాయం సమ న్యాయం జరగాలన్నారు. అదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావడం జరిగింది. తొలి ముఖ్యమంత్రి శ్రీ కె చంద్రశేఖర రావు డాక్టర్ అంబేద్కర్ గారికి అపార గౌరవం తెలుపుతూ 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించడం చారిత్రాత్మక ఘట్టం అన్నారు. అయితే ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రెండున్నర సంవత్సరాల్లో అంబేద్కర్ విగ్రహానికి సరైన గౌరవం ఇవ్వకపోవడం విచారకరం అన్నారు. ఇది ప్రజల భావాలను దెబ్బతీసే విషయం అన్నారు. మునుపటి ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం ద్వారా 10 లక్షల రూపాయల సహాయం అందించిన మన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం 12 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి ఇప్పటివరకు హామీలను నిలబెట్టుకోలేకపోయింది అన్నారు. ప్రజలను మోసం చేసే రాజకీయాలు మానుకోవాలి. డాక్టర్ అంబేద్కర్ గారి ఆశలను ఆచరిస్తూ సమానత్వ సమాజ నిర్మాణం కోసం అందరం కలిసి ముందుకు సాగాలి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి అన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని ముఖ్యమంత్రి తన వైఖరిలో మార్పు తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు కౌన్సిలర్లు అనుబంధ సంఘాల నాయకులు , కార్యకర్తలు,పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు










# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి టీజీ ఐఐసి చైర్మన్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు



**14 ఏప్రిల్ తెలుగు యువజన పత్రిక సంగారెడ్డి.** నేడు మన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టి జి ఐ ఐ సి. చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి పాల్గొన్నారు. వారితోపాటు కూన సంతోష్ కాంగ్రెస్ యువజన కార్యదర్శి, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, సంగారెడ్డి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, సాయి కృష్ణ, మహేంద్ర, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రైవేట్ పాఠశాల వద్దు - ప్రభుత్వ బడి ముద్దు

## మక్తగూడలో ఘనంగా ‘బడిబాట’ కార్యక్రమం

**తెలుగు జ్యోతి న్యూస్ షాద్నగర్ ప్రతినిధి ఏప్రిల్ 15** కొత్తూరు మండలంలోని మక్తగూడ గ్రామంలో ప్రాథమిక పాఠశాల మరియు అంగన్వాడి కేంద్రం ఆధ్వర్యంలో ‘బడిబాట’ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బోకుల శ్రీరాములు, మండల విద్యాధికారి వెంకటరామిరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీరాములు మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి తల్లిదండ్రిని కలిసి ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతను వివరించామని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని విజ్ఞప్తి చేశారు.మండల విద్యాధికారి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ, రాబోయే విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు 21 రకాల వస్తువులతో విద్యా కిట్లు అందజేయనున్నట్లు తెలిపారు. అలాగే ఉదయం టిఫిన్, మధ్యాహ్న భోజనం, గుడ్లు, రాగి జావ, పాలు వంటి పోషకాహారాన్ని అందిస్తూ విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడుతున్నామని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో ప్రభుత్వ పాఠశాలలు ముందున్నాయని తెలిపారు.ఇతర ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ, ఎల్‌కేజీ, యూకేజీతో పాటు 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు విద్యార్థులను అధిక సంఖ్యలో ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎల్గని రాములు గౌడ్, వార్డు సభ్యులు బోకుల రాజు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# ఎస్ ఎస్ సి మూల్యాంకన కేంద్రంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు




**14 ఏప్రిల్ 2000 తెలుగు జ్యోతి దినపత్రిక సంగారెడ్డి ప్రతినిధి.** సంగారెడ్డి జిల్లా అశోక్ నగర్ లో నిర్వహించబడుతున్న ఎస్ఎస్ సి పదవ తరగతి మూల్యాంకన కేంద్రంలో బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సంగారెడ్డి జిల్లా విద్యాధికారి హాజరై ప్రసంగించడం జరిగింది. దేశ విదేశాలలో బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహిస్తున్నారు అన్నారు. సమాజంలో ఉన్న అన్ని వర్గాలకు అంబేద్కర్ రిజర్వేషన్ ఇచ్చారు మరియు ఆయన నిజమైన దేశభక్తుడు అన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంగం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పి దుర్గయ్య మాట్లాడుతూ దేశంలో కార్మికులకు, కర్షకులకు, ఉద్యోగులకు అనేకమైన ప్రయోజనాలు కల్పించాడు. మహిళ గురించి హిందూ కోడ్ బిల్లు అమలుకానందన నిరసనగా కేంద్ర న్యాయ శాఖ మంత్రి పదవికి రాజీనామా చేశాడు. మహిళల అభివృద్ధి నిజమైన అభివృద్ధి అన్నారు. అన్ని సదుపాయాలు మహిళలకు ఉద్యోగులకు కల్పించిన ఘనత అంబేద్కర్కి దక్కిందన్నారు. ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి చౌహాన్ సుభాన్ మాట్లాడుతూ తండాలలో కూడా ఘనంగా అంబేద్కర్ జయంతి కార్యక్రమాలు జరగడం సంతోషం అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు డిసిఇబి సెక్రెటరీ లింభాజీ, ఎక్సమినేషన్ ఇంచార్జ్ పందరి నాయక్ ఎస్టి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు, కుర్రి చంద్రశేఖర్, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి బిట్టు వసంత్ కుమార్, సైదా నాయక్, రవీందర్, కిష్టయ్య, వరప్రసాద్, హనుమాన్లు, పి బాలరాజ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# ఎస్ ఎస్ సి మూల్యాంకన కేంద్రంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు.



**14 ఏప్రిల్ 2000 తెలుగు జ్యోతి దినపత్రిక సంగారెడ్డి ప్రతినిధి.** సంగారెడ్డి జిల్లా అశోక్ నగర్ లో నిర్వహించబడుతున్న ఎస్-ఎస్ సి పదవ తరగతి మూల్యాంకన కేంద్రంలో బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సంగారెడ్డి జిల్లా విద్యాధికారి హాజరై ప్రసంగించడం జరిగింది. దేశ విదేశాలలో బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహిస్తున్నారు అన్నారు. సమాజంలో ఉన్న అన్ని వర్గాలకు అంబేద్కర్ రిజర్వేషన్ ఇచ్చారు మరియు ఆయన నిజమైన దేశభక్తుడు అన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంగం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పి దుర్గయ్య మాట్లాడుతూ దేశంలో కార్మికులకు, కర్షకులకు, ఉద్యోగులకు అనేకమైన ప్రయోజనాలు కల్పించాడు. మహిళ గురించి హిందూ కోడ్ బిల్లు అమలుకానందన నిరసనగా కేంద్ర న్యాయ శాఖ మంత్రి పదవికి రాజీనామా చేశాడు. మహిళల అభివృద్ధి నిజమైన అభివృద్ధి అన్నారు. అన్ని సదుపాయాలు మహిళలకు ఉద్యోగులకు కల్పించిన ఘనత అంబేద్కర్కి దక్కిందన్నారు. ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి చౌహాన్ సుభాన్ మాట్లాడుతూ తండాలలో కూడా ఘనంగా అంబేద్కర్ జయంతి కార్యక్రమాలు జరగడం సంతోషం అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు డిసిఇబి సెక్రెటరీ లింభాజీ, ఎక్సమినేషన్ ఇంచార్జ్ పందరి నాయక్ ఎస్టి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు, కుర్రి చంద్రశేఖర్, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి బిట్టు వసంత్ కుమార్, సైదా నాయక్, రవీందర్, కిష్టయ్య, వరప్రసాద్, హనుమాన్లు, పి బాలరాజ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.



# శక్తి యాప్ మహిళలకు మరియు పిల్లలకు రక్షణ కవచం

**అమదాలవలస,మండలం కొర్లకోట స్కూల్ లో అవేర్నెస్**

**శక్తి టీం 2, ఆమదాలవలస సర్కిల్ ఇంచార్జ్ తమ్మినేని అమ్మాజీ**



తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం: ఆమదాలవలస మండలం కొర్లకోట గవర్నమెంట్ హై స్కూల్ నందు సుమారు 100 మంది విద్యార్థులు కు శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవడం గురించి, మహిళలకు పిల్లలకు ఏవిధంగా ఈ యాప్ ఉపయోగ పడుతుంది అనే విషయాన్ని తెలియజేస్తూ అవేర్నెస్ మీటింగ్ నిర్వహించబడినది, ఈ ప్రోగ్రాం ముఖ్యంగా బాల బాలికలు వారి యొక్క స్వీయ రక్షణ నిమిత్తము, ఏదైనా ఇబ్బందికర పరిస్థితులు ఎదురైనప్పుడు వారికి సహాయంగా పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్స్ గూర్చి, మరియు చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 ల గురించి ,నేషనల్ హైవే మరియు రూరల్ రోడ్లపై ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్లు ధరించాలని, విధిగా లైసెన్స్ తీసుకోవాలని, మైనర్లు డ్రైవింగ్ చేయడం నేరం అని, మద్యం సేవించి వాహనం నడపటం ప్రమాదకరం అని, నేషనల్ హైవే హెల్ప్ లైన్ నెంబర్ 1073, మరియు పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్స్,100, 112 మరియు 1091,, నెంబర్ల యొక్క వినియోగం గూర్చి, మహిళలు వేధింపులు గృహహింస రక్షణ కొరకు181, సైబర్ మోసానికి గురైనట్లయితే 1930 నెంబర్ వాడకం, మరియు మాదకద్రవ్యాలు సరఫరా వినియోగం నిర్మూలన కోసం 1972 (యాంటీ డ్రగ్స్) మరియు, - 1098 బాల్య వివాహాలు ,బాల కార్మికుల నిర్మూలన కొరకు, పోక్సో చట్టం గురించి విద్యార్థులకు తెలియపరచడం జరిగింది, ఈ కార్యక్రమం నందు శక్తి టీమ్ 2 ఇంచార్జి ఉమెన్ హెడ్ కానిస్టేబుల్ తమ్మినేని అమ్మాజీ , కొర్లకోట జెడ్పీచ్ స్కూల్ హెచ్ ఎమ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు,

## సదాశివపేట పట్టణంలో టైలర్ షాప్ ప్రారంభోత్సవలో పాల్గొన్న రాష్ట్ర బిజెపి నాయకులు నరేష్ దేశ్ పాండే

**15 ఏప్రిల్ తెలుగు జ్యోతి పత్రిక సంగారెడ్డి.**
సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో సదాశివపేట పట్టణ వాస్తవ్యులు అభిలాష్ పాటిల్ యొక్క నూతన టైలర్ షాపు ప్రారంభోత్సవంలో పాల్గొన్న బీ జే వై ఎం రాష్ట్ర నాయకులు నరేష్ దేశ్ పాండేను ఆహ్వానించి శాలువాతో సత్కరించి నారు.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరేష్ దేశ్ పాండే ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారితో పాటు పాల్గొన్న నాయకులు విద్యాసాగర్ ,యాదగిరి, రాజేష్, రాజు ,కిష్టయ్య, బసవరాజ్ ప్రవీణ్ నాగరాజు మరియు అభిలాష్ కుటుంబ సభ్యులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.



## సైదాపూర్ లో డాక్టర్ .బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ నిర్వహించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**15 మార్చి తెలుగు జ్యోతి పత్రిక సంగారెడ్డి.**
సంగారెడ్డి జిల్లా, కొండాపూర్ మండలం సైదాపూర్ గ్రామంలో ఘనంగా అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతిని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ పాల్గొన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలోని అణగారిన వర్గాల అభివృద్ధి కోసం అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుచుకుంటూ సమానత్వ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తో పాటు పాల్గొన్న నాయకులు స్థానిక సర్పంచ్ రాధికా రామా గౌడ్, సిహెచ్ రాధాబాయి మాజీ జెడ్పిటిసి సభ్యురాలు, ఎం విటల్ మండల పార్టీ అధ్యక్షులు, పి గోవర్ధన్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి. కొండాపూర్ మండల నాయకులు రుక్మద్దీన్, మాణిక్ ప్రభు, మహేందర్ రెడ్డి, డి నాగయ్య, సత్యానందం, శ్యామ్ రావు, వినోద్ నాయక్,బి ఆర్ఎస్ మండల దళిత నాయకులు మంగళవారం మహిపాల్ ,సైదాపూర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కే ,రోహిత్, టి కుమార్, గ్రామ యువకులు, మహిళలు ప్రజలు పాల్గొన్నారు.


## రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమితులైన "సుజాత" ని మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన" బాలమురళి "

**నూతనంగా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమితులైన " సుజాత "**



**తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం :**
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం ప్రకటించిన జాతీయ రాష్ట్ర స్థాయి పార్టీ పదవులు ప్రకటించారు. ఈ పదవుల పంపకాల్లో ఆమదాలవలస నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమితులైన తమ్మినేని సుజాత ని ఆమదాలవలస జనసేన మండల నాయకులు వీరగొట్టపు బాలమురళి, దూసి నీటి సంఘం అధ్యక్షులు హనుమంతు బాలకృష్ణ , వంజంగి పేట టీడీపీ నాయకులు మొదలవలస రాజశేఖర్ అందరూ మర్యాదపూర్వకంగ కలిసి పుష్పగుచ్చలతో హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తమ్మినేని సుజాత మాట్లాడుతూ నాకు ఈ పదవి కల్పించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి మరియు మంత్రి నారా లోకేష్ కి మరియు స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్ కి నాకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

## వెంకమ్మగూడ గ్రామంలో అదుపు తప్పి వరి చేనులోకి దూసుకెళ్లిన కారు మలుపుల రహదారిలో ప్రమాదానికి దారితీసిన నిర్లక్ష్యం



**తెలుగు జ్యోతి న్యూస్ షాద్నగర్ ప్రతినిధి ఏప్రిల్ 15 నందిగామ** మండల పరిధిలోని చేగూర్ ఉమ్మడిగ్రామపంచాయతీ వెంకమ్మగూడ గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదం స్థానికులను కలవరపరిచింది. చేగూర్ నుంచి మొదలగూడకు వెళ్లే రహదారిలో ఉన్న ప్రమాదకర మలుపుల కారణంగా ఓ కారు అదుపుతప్పి పక్కనే ఉన్న వరి చేనులోకి దూసుకెళ్లింది.ఈ ఘటనలో కారు పూర్తిగా చేనులోకి వెళ్లిపోవడంతో పంటకు నష్టం వాటిల్లినట్లు సమాచారం. అదృష్టవశాత్తు ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. స్థానికులు వెంటనే స్పందించి వాహనాన్ని బయటకు తీసేందుకు సహాయం చేశారు.ప్రాంతీయులు పలుమార్లు ఈ రహదారిపై ఉన్న మలుపులను సరిచేయాలని అధికారులకు విజ్ఞప్తి చేసినప్పటికీ చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే రహదారి భద్రత చర్యలు చేపట్టి ఇలాంటి ప్రమాదాలు మళ్లీ జరగకుండా చూడాలని వారు కోరుతున్నారు.

## అయ్యప్ప స్వామి దేవాలయంలో విశేషంగా ప్రత్యేక పూజలు

**గురుస్వామి గిరీష్ న్ నాయర్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహణ**



**తెలుగు జ్యోతి న్యూస్ షాద్నగర్ ప్రతినిధి ఏప్రిల్ 15**
నందిగామ మండల పరిధిలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో గురుస్వామి గిరీష్ న్ నాయర్ ఆధ్వర్యంలో విష్ణు పూజ పురస్కరించుకొని అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం భక్తులతో కిక్కిరిసి ఆధ్యాత్మిక వాతావరణం అలరారింది.సంప్రదాయబద్ధంగా నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు చేసి భక్తులను ఆకట్టుకున్నారు. పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులు స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా నందిగామ గ్రామ సర్పంచ్ కొమ్ము కృష్ణ, అయ్యప్ప భక్తబృందం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు జిల్లెల బాల్రెడ్డి, అయ్యప్ప స్వామి జర్నల్ సెక్రెటరీ బంటారం సుదర్శన్ గౌడ్, కొత్తూరు మున్సిపల్ కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్, నందిగామ మాజీ ఎంపీటీసీ దేపల్లె జ్యోతి అశోక్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొని పూజలను విజయవంతం చేశారు.



## వెంకమ్మగూడ గ్రామంలో దోమల నివారణకు సర్పంచ్ గొర్ల పల్లి అశోక్



**తెలుగు జ్యోతి న్యూస్ షాద్నగర్ ప్రతినిధి ఏప్రిల్ 15**
నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ గ్రామంలో దోమల సమస్య తీవ్రంగా మారుతున్న నేపథ్యంలో గ్రామ సర్పంచ్ గొర్లపల్లి అశోక్ తక్షణ చర్యలు చేపట్టారు. గ్రామ ప్రజలు దోమల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుసుకున్న వెంటనే సర్పంచ్ వార్డు సభ్యులతో కలిసి దోమల నివారణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.గ్రామంలోని కాలనీలు, వీధుల్లో ప్రత్యేకంగా దోమల మందు పిచికారీ చేయిస్తూ పరిశుభ్రత చర్యలు చేపట్టారు. దోమల వల్ల వ్యాధులు వ్యాపించే అవకాశాలు ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు.ఈ చర్యలతో గ్రామంలో దోమల సమస్య కొంతవరకు తగ్గుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తూ, సర్పంచ్ చర్యలను అభినందించారు.

## పెంజర్ల గ్రామంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం - హనుమాన్ కాలనీలో ఆనందం

**మూడేళ్ల కష్టాలకు ముగింపు... ప్రతి ఇంటికీ తాగునీరు**



**తెలుగు జ్యోతి న్యూస్ షాద్నగర్ ప్రతినిధి ఏప్రిల్ 15**
కొత్తూరు మండల పరిధిలోని పెంజర్ల గ్రామంలోని హనుమాన్ కాలనీలో దీర్ఘకాలంగా కొనసాగుతున్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. గ్రామ సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రత్యేక చర్యలతో కాలనీ వాసులకు ఉపశమనం కలిగింది.గత మూడేళ్లుగా తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్న కాలనీ ప్రజలు, ముఖ్యంగా మహిళలు మరియు వృద్ధులు దూర ప్రాంతాలకు వెళ్లి నీరు తెచ్చుకునే పరిస్థితి నెలకొంది. ఈ సమస్యను గుర్తించిన సర్పంచ్ జగన్, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ తాగునీటి సరఫరా కోసం అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశారు.ప్రస్తుతం ప్రతి ఇంటికీ తాగునీరు అందుబాటులోకి రావడంతో కాలనీ వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సర్పంచ్ తీసుకున్న చొరవ వల్ల తమ కష్టాలు తొలగిపోయాయని పేర్కొంటూ హనుమాన్ కాలనీ ప్రజలు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి దేవాలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు - భద్రతకు మరింత బలోపేతం

**రూ.65 వేల సొంత ఖర్చుతో సేవ - ఆదర్శంగా నిలిచిన శ్రీను సేవల పట్ల ప్రజల నుంచి విశేష స్పందన**





**తెలుగు జ్యోతి న్యూస్ షాద్నగర్ ప్రతినిధి ఏప్రిల్ 15**
నందిగామ మండల కేంద్రంలో మరోసారి సేవా దృక్పథంతో ముందుకు వచ్చిన జిల్లా బీసీ సేన అధ్యక్షులు కేశమోని శ్రీనివాస్ యాదవ్ (సదర్ శ్రీను) ప్రజల ప్రశంసలు అందుకున్నారు. దైవభక్తి, దేశభక్తి కలగలిపిన సేవా కార్యక్రమాలతో సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు.బుధవారం గురు స్వామి గిరీష్ నాయర్ సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, ఆలయ భద్రతను దృష్టిలో ఉంచుకుని సుమారు రూ.65 వేల సొంత నిధులతో 8 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించారు. ఈ చర్యతో దేవాలయ పరిసరాల్లో భద్రత మరింత బలోపేతం అయింది.మానవ సేవే మాధవ సేవ అన్న తత్వాన్ని ఆచరణలో చూపిస్తున్న సదర్ శ్రీను, ఎప్పటికప్పుడు సమాజ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నారు.ఈ సందర్భంగా నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ, ఉప సర్పంచ్ వెంకటేష్ గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ జిల్లెల్ల బాల్ రెడ్డి, ట్రెజరర్ ఎదిరె శ్రీకాంత్ గౌడ్, కుమార్ గౌడ్, బి కృష్ణ యాదవ్, బి జంగయ్య గౌడ్, వార్డు సభ్యుడు కిట్టు తదితరులు ఆయన సేవలను అభినందిస్తూ ప్రశంసలు కురిపించారు.సదర్ శ్రీను సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ప్రజలు ఆకాంక్ష వ్యక్తం చేస్తున్నారు

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223